# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



కోరుట్ల: ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను సత్కరిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

- విశ్రాంత ఉద్యోగుల సేవలు అభినందనీయం
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలు

కోరుట్ల, డిసెంబర్ 17: పెన్షనర్ల పెండింగ్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. పట్టణంలోని పెన్షనర్ సంఘం భవనంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ డే వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో వెన్నంటి నిలిచిన విశ్రాంత ఉద్యోగుల సేవలు అభినందనీయమని కొనియాడారు. పెన్షనర్ భవనంలో వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన సంజయ్‌ను విశ్రాంత ఉద్యోగులు శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పలువురు విశ్రాంత ఉద్యోగులను శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు మేడి కిషన్, గంధ్ర కాంతారావు, బొడ్ల ఆంజనేయులు, నిమిషకవి రవిశంకర్, రుద్ర మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాలకు సంజయ్ కల్వకుంట్ల హాజరు

కోరుట్ల, డిసెంబర్ 17: పట్టణంలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాలకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల హాజరయ్యారు. స్థానిక కావేరి గార్డెన్‌లో జరిగిన బీఆర్ఎస్ బహ్రెయిన్ శాఖ అధ్యక్షుడు రాధారపు సతీశ్‌కుమార్, వాణి దంపతుల కూతురు తేజస్విని నూతన వస్త్రాలంకరణ మహోత్సవానికి రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలంతో కలిసి హాజరై ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, నాయకులు జేడీ సుమన్, సనావొద్దీన్, మోసిన్, క్యాతం స్రుజన్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బంధుకు దరఖాస్తు చేసుకోండి

సారంగాపూర్, డిసెంబర్ 17: గ్రామాల్లో ఎవరైనా రైతులకు కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చి ఉంటే వారు రైతు బంధు కోసం మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఏఈవో ఆంజనేయులు, వెంకటేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో కొత్తగా భూములు విరాసత్ చేసుకున్నవారు, భూములు కొనుగోలు చేసిన వారు, కొత్తగా పట్టాపాసు పుస్తకాలు వచ్చిన వారు ఉంటే రైతుబంధు కోసం రైతులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు ఆధార్ కార్డ్, భూమికి సంబంధించిన జిరాక్స్ పత్రాలను జతచేసి రైతుబంధు కోసం మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

## మేడిపల్లి మండల సర్వసభ్య సమావేశం



మేడిపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దొనకంటి ఉమాదేవి

మేడిపల్లి, డిసెంబర్ 17: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దొనకంటి ఉమాదేవి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు పలు అంశాలపై చర్చించారు. కరెంట్ పోల్స్ దూరంగా ఉండడంతో కరెంట్ వైర్లు కిందికి వస్తున్నాయని, దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, సర్పంచులు కాచర్ల సురేశ్, తొటి తిరుపతిరెడ్డి, గాజోజి చారి, నాంచారి స్వప్న, చెక్కపెల్లి అరుణ, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, ఎంపీటీసీలు ఆదె రాజన్న, నెల్లుట్ల పూర్ణిమ, నాయిని మమత, కో ఆప్షన్ సభ్యుడు షేక్ హైమద్, ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి తొట్టి నిర్మాణ పనులకు భూమి పూజ



కోరుట్ల: నీటి తొట్టి నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న కమిటీ సభ్యులు

కోరుట్ల, డిసెంబర్ 17: పట్టణంలోని అయ్యప్ప, జ్ఞాన సరస్వతీ మాత దేవాలయ ప్రాంగణంలో ఆదివారం నీటి తొట్టి నిర్మాణ పనులకు ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు చిద్రాల నారాయణ భూమి పూజ చేశారు. భక్తుల సౌకర్యార్థం 20 వేల లీటర్ల సామర్థ్యం గల నీటి తొట్టి నిర్మాణ పనులకు భూమి పూజ చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఇక్కడ కౌన్సిలర్ గంధం గంగాధర్, అడ్‌హక్ కమిటీ సభ్యులు బట్టు హరికృష్ణ, గంధ్ర రాజేందర్‌రావు, నీలి శ్రీనివాస్, రవిగౌడ్, గ్యాద సాయికృష్ణ, గడ్డం మధు తదితరులున్నారు.

## 'మధ్యాహ్న భోజన కార్మికుల హామీలు నెరవేర్చాలి'



సీ ప్రభాకర్ భవనంలో మాట్లాడుతున్న రాములు

కోరుట్ల, డిసెంబర్ 17: మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు కోరారు. పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో ఆదివారం నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికుల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పదివేల వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మునుగూరి హనుమంతు, మిడ్ డే మీల్స్ వర్కర్స్ యూనియన్ నేతలు కొంక భాగ్య, సంగం పద్మ, సుక్క లక్ష్మీరాజం, కోయల్‌కార్ అంకుశ్, కుందారపు జగన్, ఉరుమడ్ల రాజు, చిలివేరి గంగు, మునుగూరి నర్సు, కొండవేని గంగు, బెక్కం లత, అగ్గిమల్ల రాధ, రాజం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణం ప్రారంభం



పూజలు చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల రూరల్, డిసెంబర్ 17: కన్నాపూర్ గ్రామంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొక్కు సుధాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రభు, నాయకులు వేణు, మురళి, గంగారెడ్డి, గౌడ సంఘం నాయకులు, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి



వంటవార్పు చేస్తున్న ఆటో డ్రైవర్లు

రాయికల్, డిసెంబర్ 17: ఆటో, జీపు, డ్రైవర్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు సామల్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. పట్టణంలో రాయికల్ ఆటో, జీపు, టాటా మ్యాజిక్ డ్రైవర్లు ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో తాము ఉపాధి కోల్పోయామని, తమకు ఉపాధి కల్పించాలని కోరుతూ ఆదివారం నిరసన, వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, జీపు యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఆటో, జీపుడ్రైవర్లను, ప్రభుత్వం ఆదుకొని ఉపాధి మార్గాలు చూపించడంతో పాటు, ప్రతి నెలా డ్రైవర్లకు జీవన భృతి కింద రూ.20 వేలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎండీ మహబూబ్, నగేశ్, రమేశ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వరి ధాన్యం కొనుగోళ్లు

కథలాపూర్, డిసెంబర్ 17: సిరికొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లు ముగిసినట్లు సింగిల్ విండో చైర్మన్ చుక్క దేవరాజం ఆదివారం తెలిపారు. 421 మంది రైతుల నుంచి 28,834 క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలుకు సహకరించిన అధికారులు, సివిల్ సప్లయ్, రైస్ మిల్లర్ల యజమానులు, సింగిల్ విండో సిబ్బందికి, రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.



మానస స్కూల్‌లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

## మ్యాథ్స్ ఒలింపియాడ్

జగిత్యాల, డిసెంబర్ 17: జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా (డిసెంబర్ 22) జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మ్యాథ్స్ ఒలింపియాడ్ నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభని వెలికి తీయడానికి జ్యోతి మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్-2023 పేరిట టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. 4వ తరగతి నుంచి 9వ తరగతి వరకు నిర్వహించిన ఈ పరీక్షకు జిల్లాలోని వివిధ ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 1951 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షకు సంబంధించిన ఫలితాలను జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం డిసెంబర్ 22న ఉదయం విడుదల చేస్తామని, అందులో ప్రతి తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపిక చేసి రూ.25 వేల నగదు బహుమతులు, మొదటి 50 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందిస్తామని పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, మౌనికా రావు, అజిత, రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### 'మానస'లో ఎగ్జామ్‌కు విశేష స్పందన

జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మానస మాథ్స్ టాలెంట్ హంట్ ఎగ్జామ్ 2023 పరీక్ష నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన పరీక్షకు జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 4 నుంచి 9వ తరగతి విద్యార్థులు 2212 మంది హాజరయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ రజితారావు తెలిపారు. పరీక్షకు సంబంధించిన ఫలితాలను డిసెంబర్ 22న విడుదల చేస్తామని, అందులో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపిక చేసి రూ.25 వేల వరకు నగదు బహుమతులు, మొదటి 50 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందిస్తామని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, మౌనిక రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి స్పందన

ధర్మపురి, డిసెంబర్ 17: రాయపట్నం గ్రామంలో జగిత్యాలకు చెందిన మాధవ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో గ్రామానికి చెందిన 283 మందికి బీపీ, షుగర్‌తో పాటు వివిధ రకాల పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. శిబిరంలో వైద్యులు ఆకుతోట శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్, రాజశేఖర్ పాల్గొని పరీక్షించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈర్ల చిన్నక్క మొండయ్య, ఎంపీటీసీ గోపతి పుష్పలత, ఉప సర్పంచ్ దేవక్క తదితరులున్నారు.



వృద్ధుడిని పరీక్షిస్తున్న వైద్యుడు